నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 5 2025
suryachitramagazine@gmail.com



# నటన కోసం పుట్టిన దేవత మహానటి సావిత్రి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025





# నటన కోసం పుట్టిన దేవత మహానటి సావిత్రి

**2025 డిసెంబర్ 6న మహానటి సావిత్రి 90వ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక వ్యాసం**

ముఖంలో నవరసాలు పండించి సగటు ప్రేక్షకులను సైతం సమ్మోహితులను చేసి మహానటిగా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసిన నటీమణి సావిత్రి. తెలుగు తెరపై నటనా ప్రావీణ్యానికి ప్రతీకగా నిలిచిన సావిత్రి పేరు వినగాయే ఒక యుగం గుర్తుకు వస్తుంది. సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి, ప్రముఖ కళా సంస్థ సంగమం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 2025 డిసెంబర్ 1 నుండి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట హైదరాబాద్ రవీంద్రభారతిలో 90వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ ఉత్సవాల్లో సావిత్ర నటించిన సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి క్లాసిక్స్ పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణ కర్త బొల్లినేని కృష్ణయ్యని ప్రత్యేకంగా సత్కరించారు. మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ సందర్భంగా మహానటి సావిత్ర జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రత్యేక కథనం

**జననం-బాల్యం**

మహానటి సావిత్రి 1935 డిసెంబరు 6న ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలంలోని చిర్రావూరులో సుభద్రమ్మ, నిశ్శంకరం గురవయ్య దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. సావిత్రి తండ్రి రైస్‌మిల్ కార్మికుడిగా తెనాలిలో కొంతకాలం పనిచేసినట్టు తెలుస్తుంది. సావిత్రికి ఆరు నెలల వయస్సు రాగేనే తండ్రి గురవయ్య టైఫాయిడ్‌తో చనిపోవడంతో తల్లి దుర్గాంబ తన ఇద్దరి పిల్లలను తీసుకొని విజయవాడలోని అక్కగారింటికి మకాం మార్చింది. వాళ్ళ బావగారైన కొమ్మారెడ్డి వెంకట్రామయ్య ఒక నాటకసంస్థను నడుపుతుండేవారు. సావిత్రి, ఆమె అక్క మారుతి కస్తూరిదేవి మెమోరియల్ స్కూల్‌లో చదువుతుండేవారు. సావిత్రి అన్న కూడా బాల్యంలోనే చనిపోయారు. తండ్రి చనిపోవడంతో పెదనాన్న కె.వి. చౌదరి, పెద్దమ్మ దుర్గాంబ పెంపకంలో సావిత్రి పెరిగారు. బాల్యం నుండి కూచిపూడి, భరతనాట్యం, నాటకాలంటే సావిత్రికి అమితమైన ఇష్టం. ఆమె 8వ తరగతి వరకు మాత్రమే చదువుకుని ఆపేశారు. సావిత్రి పాఠశాలకు వెళ్ళే దారిలో శిష్టా పూర్ణయ్య అనే నాట్యాచారులు నృత్యపాఠశాలను నడుపుతుండేవారు. అయితే సావిత్రి నృత్యం బాగా చేయడం గమనించిన వెంకట్రామయ్య ఆమెను పూర్ణయ్య దగ్గర నృత్య శిక్షకురాలిగా చేర్చారు. దీంతో ఆమె పదేళ్ళు వచ్చేసరికే నాట్య ప్రదర్శనలు ఇచ్చేస్థాయికి ఎదిగారు. కొంగర జగ్గయ్య ఒకసారి ఆమె ప్రదర్శన చూసి తమ నాటకపరిషత్‌లో అవకాశం ఇచ్చారు. 13 ఏళ్ల వయస్సులోనే కాకినాడలో జరిగిన ఆంధ్ర నాటక పరిషత్ ఉత్సవాలలో పాల్గొనడం ఆమె జీవితాన్ని మలుపుతిప్పింది. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా వచ్చిన పృథ్వీరాజ్ కపూర్ ఆమెను సినిమాలలో చేరమని సలహా ఇవ్వడంతో 1949లో సావిత్రి మద్రాసుకు ట్రైన్ ఎక్కేశారు.

**సినీరంగం ప్రవేశం**

సావిత్రి బాలనటిగా సినిమాల్లో అడుగుపెట్టి, తెలుగు సినీ రంగానికే రాణిగా మారిన అద్భుత ప్రస్థానం సావిత్రిది. ఆమె 13 సంవత్సరాల వయసులో నటించడం ప్రారంభించారు. మొదట ఎల్.వి ప్రసాద్ 'సంసారం' అనే సినిమాలో అవకాశం ఇవ్వగా కొన్ని షాట్లు తీసిన తరువాత వయస్సు తక్కువగా ఉందనే కారణంతో ఆమెను తీసేశారు. 1949లో సారథి పిక్చర్స్ 'అగ్ని పరీక్ష', జెమినీ స్టూడియోస్ 'ముగ్గురు కొడుకులు' షూటింగ్‌లు జరుగుతున్నాయి. అక్కడ కాస్టింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జెమిని గణేషన్ మొదటిసారి సావిత్రి కలిశారు. స్క్రీన్ టెస్ట్ జరిగినప్పటికీ సావిత్రి సెలెక్ట్ కాలేదు. తర్వాత 'పాతాళ భైరవి'లో చిన్న డాన్స్ బిట్ చేసే అవకాశం వచ్చింది. అనంతరం 'సంసారం'లో ఏఎన్నార్ సరసన సెకండ్ హీరోయిన్‌గా ఆఫర్ వచ్చినప్పటికీ సరిగా చేయడంలేదని తీసేసి అదే సినిమాలో ఒక డైలాగ్ మాత్రమే చెప్పించారు.

తర్వాత 'పాతాళభైరవి' అనే సినిమాలో కనబడీ కనబడని పాత్రలో నటించారు. అయితే 'పెళ్ళిచేసి చూడు' సినిమాలో రెండవ కథానాయిక పాత్ర గుర్తింపు తెచ్చుకున్నారు. ఇంత చిన్నమ్మాయ్ ఏం నటిస్తుందో అని అక్కినేని నాగేశ్వరరావు అనుమానపడగా ఆయన అనుమానాలను పటాపంచలు చేస్తూ ఆయననే మైమరపించారు సావిత్రి. తర్వాత 'రూపవతి', 'ఆదర్శం', 'పల్లెటూరు', 'శాంతి', 'పెళ్ళిచేసి చూడు', 'బతుకు తెరువు' లాంటి చిత్రాల్లో నటించారు. అనంతరం వచ్చిన 'దేవదాసు' తో సావిత్రి స్టార్ హీరోయిన్‌గా ఎదిగిపోయారు. 1953సంవత్సరం ఆమె జీవితాన్ని మరో మలుపుతిప్పింది. ఆంధ్రదేశాన్ని ఉర్రూతలూగించిన 'దేవదాసు' సినిమాలో పార్వతి పాత్రకు సావిత్రి ఎన్నికయ్యారు. అది కూడా అనుకోకుండా వచ్చిన అవకాశం. మొదట షావుకారు జానకిని తీసుకుంటే ఏవో ఇబ్బందులవల్ల ఆమె తప్పుకోవడంతో ఆ అవకాశం సావిత్రికి దక్కింది. ఇక అక్కడినుండి వెనుతిరిగి చూడలేదు. 1957లో వచ్చిన 'మాయా బజార్' సినిమాలో తన నటనా విశ్వరూపంచూపించారు. ఏఎన్ఆర్, ఎన్టీఆర్, ఎస్వీ రంగారావు లాంటి హేమాహేమీలు నటించిన ఆ సినిమాలో వారందరినీ తన నటనతో డామినేట్ చేశారు. అనంతరం సావిత్రి. మిస్సమ్మ, గుండమ్మకథ, వెలుగునీడలు, మూగనోము, డాక్టర్ చక్రవర్తి, రక్తసంబంధం లాంటి ఎన్నో విజయవంతమైన సినిమాలలో నటించారు. మిస్సమ్మ చిత్రం తరువాత ఆమెను ప్రేక్షకులు మిస్సమ్మ అని పిలిచారు.

**తారాపథంలో మహానటి**

అప్రహితంగా సాగిపోతున్న ఆమె జీవితంలో ఓ నిర్ణయం తన జీవితగమనాన్నే మార్చేసింది. ఆమె 16 సంవత్సరాల వయసులో వివాహం చేసుకున్నారు. 20 ఏళ్ల వయసులో సూపర్ స్టార్‌గా ఎదిగారు. సావిత్రి 1952లో తమిళ సినీ పరిశ్రమకు చెందిన జెమిని గణేషన్‌ను వివాహం చేసుకున్నారు. జెమినీ గణేషన్‌కు అప్పటికే వివాహం కావడం, కుమార్తెలు ఉన్నారని, పైగా మరో నటీమణి పుష్పవల్లితో ప్రేమ వ్యవహారంలో ఉండటంతో ఆ వివాహం విబేధానికి దారితీసింది. కొంతమంది జెమినీ గణేషన్‌తో వివాహం వద్దని వారించినా సావిత్రి వినలేదు. ఇటు తమిళ్ 'పాతాళ భైరవి', 'సంక్రాంతి', 'దేవదాసు', 'పరోపకారం' లాంటి సినిమాలు చేశారు. 'మసంపోల్ మాంగల్యం'లో హీరోయిన్ గా నటిస్తున్నప్పుడే జెమిని గణేషన్‌తో ప్రేమ మొదలైంది. 1952లో పదహారేళ్ళ వయసులో చాముండేశ్వరి టెంపుల్లో ఆయన్ని రహస్యంగా వివాహం చేసుకున్నారు. ఆయనకు అప్పటికే వివాహమై, పిల్లలు కూడా ఉన్నారు. ఆ తర్వాత ఎన్నో ఆణిముత్యాల్లాంటి చిత్రాల్లో ఆమె నటించారు. 'మిస్సమ్మ'. 'అర్ధాంగి', 'కన్యాశుల్కం', 'దొంగరాముడు', 'తోడికోడళ్ళు', 'మాయాబజార్', 'అప్పుచేసి పప్పుకూడు', 'చివరకు మిగిలేది'' అనేక హిట్ చిత్రాలలో నటించారు. 1956లో ఉచ్ఛదశలో ఉన్నప్పుడు, తప్పనిసరి పరిస్థితిలో, తన వివాహాన్ని పబ్లిక్ కి తెలియజేసి, అద్దె ఇంట్లో సంసారం మొదలు పెట్టారు. 1958లో టి నగర్, హబీబుల్లా రోడ్‌లో విశాలమైన భవంతి నిర్మించి, అందులోకి మారారు. 1958 డిసెంబర్ 2న కుమార్తె విజయ చాముండేశ్వరి పుట్టారు. 1955లో కొడుకు సతీష్ కుమార్ పుట్టారు. 1966లో నిర్మాతగా మారి 'నవరాత్రి' అనే సినిమా తీశారు. 1968లో 'చిన్నారి పాపలు' చిత్రంతో దర్శకురాలిగా కూడా మారారు.

**ఆర్థికంగా చితికిపోయిన సావిత్రి**

1964 తరువాత సావిత్రి ప్రాభవం నెమ్మదిగా తగ్గసాగింది. పెళ్లి తర్వాత సావిత్రి ఫైనాన్షియల్

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025


విషయాలు జెమినీ గణేషన్ చేతిలోకి వెళ్ళాయి. తెలుగులో అఖండవిజయం సాధించిన మూగమనసులు సినిమాను

2వపేజీ తరువాయి...

జెమినీ గణేషన్‌ను పెట్టి తమిళంలో పునర్మించగా అది ఆశించనంతంగా విజయవంతం కాలేదు. అంతే సావిత్రి అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. 1969లో జెమినీ గణేషన్ తో విడిపోయారు. 1971లో తమిల్ సినిమా 'ప్రాప్తం' (మూగ మనసులు") తీసి ఆర్థికంగా బాగా చితికిపోయారు. దాంతో ఉన్న పెద్ద ఇల్లు కొన్ని స్థలాలు అమ్మాల్సి వచ్చింది. 1970లో తల్లి చనిపోయారు. 1974లో అక్క మారుతి చనిపోయారు. భర్తతో విడిపోయారు. ఇలాంటి సంఘటనల వల్ల సావిత్రి మానసికంగా కుంగిపోయి మద్యానికి బానిస య్యారు. ఆ తరువాత బాగా లావు పెరిగారు. దాంతో ఆమెకు హీరోయిన్ పాత్రలు రావడం తగ్గాయి. 1973లో కుమార్తె విజయ చాముండేశ్వరికి 15 ఏళ్ళ వయసులోనే వివాహం జరిపించారు. ఆ వివాహానికి తండ్రి జెమినీ గణేషన్ హాజరు కాలేదు. 1976లో కూతురు తాగవద్దన్నదని గొడవ పడ్డారు. కొడుకును తీసుకుని అన్నానగర్‌లోని అద్దె ఇంట్లోకి మారారు. 1978లో కొన్నాళ్ళపాటు తాగుడు మానే ప్రయత్నం చేశారు. ఆరోగ్యం కూడా కాస్త బాగుపడింది. అయితే ఇన్ కంటాక్స్ ప్రాబ్లమ్స్, లీగల్ ప్రాబ్లమ్స్ రావడంతో, మళ్ళీ తాగడం మొదలు పెట్టారు. భర్త జెమినీ గణేషన్‌తో పాటు ఇద్దరు పిల్లలు దూరం అయ్యారు. అది తట్టు కోలేక మత్తుకి అలవాటు పడిపోయారు.



**సావిత్రి చివరి రోజులు**

సావిత్రి తెలుగమ్మాయి అంటే తమిళులు నమ్మరు. ఒక్క తమిళులే కాదు. ఆమె ఏ భాషలో నటిస్తే ఆ భాషను అంత స్పష్టంగా, తన మాతృభాషలాగానే మాట్లాడగలిగిన నేర్పు ఆమెది. రెండున్నర దశాబ్దాలపాటు తెలుగు, తమిళ చలనచిత్రరంగంలో తిరుగు లేని తారగా వెలుగొందిన సావిత్రి చివరి రోజులు అంత బాధాకరంగా గడుస్తాయని ఎవరూ అనుకుని వుండరు. సావిత్రి మనసు ప్రేమను కోరుకుంది. ప్రేమ పిచ్చిది అన్నమాట ఆమెకు బాగా అతుకుతుంది. జెమినీ గణేషన్‌న్ని పిచ్చిగా ప్రేమించారు. అతనికి అప్పటికే వివాహమైందని, అతనికి చాలామంది తార లతో సంబంధాలున్నాయని తెలుసు. ఆ విష యంలో ఆమెను అనేకమంది హెచరించారు. అయినప్పటికీ రహస్యంగా మైసూరు వెళ్ళి చాముండేశ్వరీదేవి సమక్షంలో పెళ్ళాడారు. అప్పటికి ఆమె వయసు రెండు పదుల్లోపే. ఆ వివాహమే ఆమె జీవితాన్ని మార్చివేసింది. సావిత్రి సినీకెరీర్ అద్భుతంగా ఉన్నప్పుడు జెమినీ గణేషన్ ఆమె వెంటే వున్నారు. తాను తాగుతూ సరదాగా సావిత్రిని తాగమని అడిగారు. అంతవరకు మందు ముట్టని సావిత్రి తర్వాత జెమినీ గణేషన్ పుణ్యమా అని మందు లేకుండా బతకలేని స్థితికి వచ్చారు. ప్రతిరాత్రి మందు కావాలి. సినిమా అవకాశాలు తగ్గటంతో ఆదాయం తగ్గింది. అంతగా చదువుకోని సావిత్రి అమాయకురాలు. ఆర్థికపరమైన లావాదేవీలు ఎలా నిర్వహించాలో తెలియదు. ఎవరినిపడితే వారిని నమ్మారు. అవే ఆమెకు సమస్యలు తెచ్చి పెట్టాయి. సావిత్రి సంపాదన మీద పెత్తనం చెలాయించాలను కున్న జెమినీ గణేషన్ చాలావరకు విజయం సాధించారు. గుడ్డిగా తన ఆదాయమంతా భర్త చేతిలో పెట్టిందామె.

తెలుగులోవచ్చిన 'మూగమనసులు' సినిమా, అందులో ఆమె పాత్రను ప్రేక్షకులు మరువలేరు. ఆ సినిమాను తమిళంలో నిర్మించాలనుకుంది సావిత్రి. అందుకు హీరోగా భర్తను ఎంపికచేసుకోవడం, దానిమీద భర్త అభ్యంతరంతో ఆమె కష్టాలు మొదలయ్యాయి, తన డబ్బు తన ఆధీనంలో లేదన్న వాస్తవం తెలిసివచ్చింది. సినిమా ఆగకూడదన్న పట్టుదలతో ఆ సినిమాను పూర్తిచేసి విడుదల చేశారు. అంత చక్కని కథ కలిగిన సినిమాను తమిళులు ఎందుకు తిరస్కరించారో తెలియదు. ఆర్థికనష్టం, అప్పులమీద వడ్డీలు, తన మాట వినలేదన్నకోసంతో జెమినీ గణేషన్ ఇంటికిరావడం మానే శారు. ఎంతగానో ప్రేమించిన భర్త దూరమవడం ఆమె ఆరోగ్యంమీద ప్రభావం చూపించాయి. దాంతో తాగడం మొదలు పెట్టిన తర్వాత ఇక ఆపడం తెలియలేదు.

1971కల్లా సావిత్రి తాగుడుకు బానిస అయ్యారు. తాగుడు వద్దని దేవదాసుకు నీతిబోధ చేసిన ఈ సినీ సార్వతి అదే తాగుడులో మునిగితేలారు. తాగుడు తప్పించి తిండి తినదు. శరీరం, మనసు రెండూ పాడయ్యాయి. సావిత్రి చుట్టూ వందిమాగధులు చేరి ఆమెను ఉబ్బి తబ్బిబ్బు పోయేలా చేసేవారు. ఆమెది మొదటి నుండి మహారాణి జీవితమే, మహారాణులు దానం చేసినట్టే తన దగ్గరున్నది అలా తీసి దానం చేసేవారు. కాలం మారినా ఆమె అలవాటు మార లేదు. అడిగినవారికి ఏదో ఒకటి ఇచ్చే అలవాటు పోలేదు. ఇదంతా కూతురు, అల్లుడుకి, ఆమె వియ్యాలవారికీ నచ్చ లేదు. వారు విధిస్తున్న ఆంక్షలకు లోబడి బతకడం సావిత్రికి ఇష్టం లేదు. ఫలితంగా తాను మహారాణిలా బతికిన బంగళాను వదిలి కేవలం 500 రూపాయల అద్దెకు చెన్నపట్నంలోని అన్నానగర్ ప్రాంతానికి మారారు. ఆ చిన్న ఇంట్లోనే కొడుకుతో గడిపారు. నాటివరకు సావిత్రి ఆదాయపు పన్ను సక్రమంగా చెల్లించలేదు. దానిమీద నోటీసులు పంపించారు. చాలాకాలం ఆ నోటీసులను పట్టించుకోలేనంత మత్తులో ఉండిపోయారు. ఫలితం ఆదాయపుపన్ను శాఖవారు వడ్డీల మీద వడ్డీలు లెక్కలు కట్టి లక్షలలో బకాయి చూపించి కడతారా లేక ఆస్తులు జప్తు చేయమంటారా? అని బెదిరింపులు మొదలుపెట్టారు. తాగుడు తనని పతనం చేసిందని ఆమె అర్థంచేసు కుని, ఆ మత్తు బానిసత్వం నుండి బయటపడి మళ్ళీ సినిమాలలో నటించడం మొదలు పెట్టారు.

ఆ మహానటిని దర్శకత్వం వహించే అదృష్టం కోసం ఎదురుచూస్తున్న దర్శకులు ఆదరించారు. ఆమెతో నటించే మహదావకాశం కోసం ఎదురుచూసే నటులు పొంగిపోయారు. కాని పీక్కుపోయిన ఆమె ముఖం చూసి ప్రేక్షకులు మాత్రం కంటతడి పెట్టారు. ఒక కన్నడ షూటింగ్ కోసం బెంగళూరు వెళ్ళిన సావిత్రి తన ఆస్తులన్నీ జప్తుచేసే నోటీసు వచ్చిందన్న విషయం తెలుసుకున్నారు. అప్పటికి రెండు మూడేళ్ళుగా మందు మానేసిన సావిత్రి ఆ రోజు హోటల్లో తిరిగి తాగడం మొదలుపెట్టారు. దగ్గర ఎవరూ లేరు. తాగడం మొదలు పెట్టిన తర్వాత ఇక ఆపడం తెలియ లేదు. తెప్పించుకున్న ఆహారం తినలేదు. అప్పటికే ఆమెకు ఇన్సులిన్ ఇంజెక్షన్ చేయించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తనకు తానుగా ఇన్సులిన్ డోస్ తీసుకునేవారు. కాని ఆరోజు ఆ ఇంజెక్షన్ తీసుకున్నారో లేదో తెలియదు. తీసుకుంటే వెంటనే ఏదోకటి తినాలి. కొడుకు సతీష్ బలవంతంచేస్తే బిస్కెట్ మాత్రం తిన్నారు. "మైసూరు నుండి బెంగళూరు మీదుగా మద్రాసు వెళ్ళేటప్పుడు ఇక్కడ ఆగి ఒక కుక్క పిల్లను కొని తీసుకుని వెళదాం"అని కొడుకుతో చెపుతూ నిద్రలోకి జారుకున్నారు. తెల్లవారింది. కాని ఆ మహానటి నిద్రలేవలేదు. నోటి వెంట నురగ వస్తోంది. విషపుపురుగు కుట్టిందేమో అని అనుకున్నారు. కాని ఆమె డయాబెటిక్ కోమాలోకి వెళ్ళింది. ఇన్సులిన్ ఇంజెక్షన్ తీసుకుని ఆహారం తిననందున ఆమెకువచ్చిన ఇబ్బంది అది.

ఎప్పుడైనా ఎవరైనా వెళితే కళ్ళుతెరచి చూసినా ఆమె గుర్తుపట్టిందో లేదో తెలియని పరిస్థితి. ఆమెకు నచ్చిన పాటలు వినిపిస్తే స్పందిస్తుందని ఆనుకుని ఆమె నటించిన పాటలు వినిపించేవారు. 'దేవదాసు' సినిమాలోని "కలయిదనీ... నిజమిదనీ... బ్రతుకింతేనులే' పాటకు కొంచెం కదలిక చూపించేవారట. బక్కచిక్కిపోయి, ఎము కలగూడులా మారిపోయిన సావిత్రి, శరీరంలోని ఒక్కొక్క అంగం పనిచేయడం మానేస్తుంటే ఆమె ఎప్పటికైనా కోలుకుంటుందేమోఅన్న ఆశతో గొట్టం ద్వారా ద్రవ ఆహార పదార్థాలను ఎక్కిస్తూ వైద్యులు చెయ్యగలిగినదంతా చేశారు. మహానటి సావిత్రి సినిమాలలో ఎన్నో పాత్రల ద్వారా జీవితపోరాటం చేశారు. ఎన్నో రకాలుగా ఆమెను వేధించిన విధి చివరిలో సహకరించిందేమో? కాని ఆమె చెప్పాలనుకుంటున్న చివరిమాటలేవో చెప్పకుండానే వెళ్ళిపోయారు.

1980 మే 11న కోమా లోకి వెళ్ళిన మహానటి 1981 డిశంబరు 26న మరణించే వరకు ఆమె పరిస్థితిలో ఏ మార్పు లేదు. ఆ టైంలో జెమినీ గణేషన్ మలేషియాలో ఉన్నారు. 16 రోజుల ట్రీట్‌మెంట్ అనంతరం పరిస్థితి బాగుపడక పోయేసరికి, జెమినీ గణషన్ ఆమెను మద్రాసుకు తరలించారు. మూడు నాలుగు నెలలు హాస్పిటల్లో ఉంచిన తర్వాత అన్నానగర్లోని ఆమె అద్దె ఇంటికి తీసుకెళ్ళారు. అక్కడ వాణి, బాబు అనే బంధువులు కోమాలో ఉన్నన్నాళూ సావిత్రిని చూసుకున్నారు. 18 నెలలు కోమాలో ఉన్న తర్వాత పరిస్థితి ఇంకా క్షీణించడంతో డిసెంబర్ మొదటి వారంలో మళ్ళీ హాస్పిటల్లో జాయిన్ చేశారు. 1981డిసెంబర్ 26వ తారీఖున 46 ఏళ్ళకే మద్రాసులోని 'లేడీ వెల్లింగ్టన్ సర్సింగ్ హోమ్'లో తుదిశ్వాస విడిచారు. నటులు ఎందరో వుంటారు. కాని మహానటులు ఒక్కరే వుంటారు. ఆ ఒకే ఒక్క మహా నటి సానిత్రి. జీవించింది నలభై ఆరేళ్ళే. అయితేనేం చిరస్థాయిగా నిలిచే నటనాకీర్తి సంపాదించారు. ఆమె సెట్ లో ఉందంటే ఎస్.వి.రంగారావులాంటి నటుడు కూడా నటన విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని మనసులో అనుకునే వారట. సాటి నటీమణులకు ఆమె అంటే ఎంతో గౌరవం, అభిమానం. ఆమెను తలచుకుంటే చాలు నటన అదే వస్తుంది.

**దేశభక్తురాలు సావిత్రి**

అప్పట్లోనే లక్షలు చూసిన మహానటి సావిత్రి. హీరోల కంటే ఎక్కువ పారితోషికం తీసుకున్న నటిమణి. చైనా యుద్ధం అప్పుడు తన ఖరీదైన ఇంటిని అమ్మి ప్రధాని సహాయనిధికి ఇచ్చిన దేశభక్తురాలు, 1965లో ఢిల్లీలో తన ఒంటిపై ఉన్న అన్ని వారాల నగలను అప్పటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చేతిలో పెట్టిన మహాతల్లి సావిత్రి. తన ఇంటికి వచ్చినవారిని వట్టిచేతులతో పంపని దయాహృదయరాలు. దానధర్మాలు చేయడంలో ఆమెకు ఆమే సాటి. తన అనేవారు లేక, కరుణచూపించేవారు లేక 1981 డిసెంబర్ 26న ఒక అనాథలా తనువు చాలించారు. "బ్రతుకు పూల బాటకాదు.. అది పరవశించి పాడుకునే పాట కాదు" అనేది సావిత్రి జీవితంలో నిజమైంది.

**అవార్డులు-గౌరవాలు**

సావిత్రి అనేక రాష్ట్ర పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. 1970లో విడుద లైన 'చివరకు మిగిలేది' చిత్రానికిగాను నంది పురస్కారాన్ని అందుకున్నారు. 1963లో విడుదలైన నర్తనశాల చిత్రంలో ఆమె నటనకుగాను దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రపతి అవార్డు (సిల్వర్ మెడల్) అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం ఆమె మరణానంతరం 'మహానటి' బిరుదు ఇచ్చింది. అదే పేరుతో ఆ తరువాత సావిత్రి బయోపిక్ వచ్చింది.

**సావిత్రి బయోపిక్ మహానటి**

వైజయంతీ మూవీస్-స్వప్న సినిమా పతాకంపై 2018లో ప్రియాంకదత్ సావిత్రి బయోపిక్‌ను మహానటి పేరుతో చలనచిత్రాన్ని నిర్మించారు. ప్రియంకదత్, స్వప్నదత్, అశ్వినీదత్ తదితరులు ఈ చిత్రానికి ప్రధాన నిర్మాతలుగా వ్యవహరించగా నాగ్ అశ్విన్ రచన, దర్శకత్వం వహించారు. , కీరవాణి సంగీతం అందించారు. కీర్తి సురేష్ సావిత్రి పాత్రలో నటించి జాతీయ అవార్డు గెలుచుకున్నారు.

**సావిత్రి నటించిన కొన్ని చిత్రాలు**

మహానటి సావిత్రిగారు సుమారు 250కు పైగా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ చిత్రాల్లో నటించారు. తెలుగులో 138, తమిళంలో100, కన్నడలో6, హిందీలో5, మలయాళంలో3 చిత్రాల్లో నటించారు. అనేక తెలుగు చిత్రాలు ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్ర వేశాయి. శంషేరా (1953), దేవదాసు (1953), చంద్రహారం (1954), పరివర్తన (1954), మిస్సమ్మ (1955), దొంగ రాముడు (1955), మాయాబజార్ (1957), అపూర్వ సహోదరులు (1957), చెంచులక్ష్మి (1958). అప్పు చెసి పప్పు కూడు (1958),మంగల్య బలం (1959), గుండమ్మ కథ (1962), మూగ మనసులు (1963), డాక్టర్ చక్రవర్తి (1964). పూజా ఫలం (1964). నవరాత్రి (1966), వరకట్నం (1968), ప్రాణమిత్రులు (1967), మరపురాణి కథ (1969), రక్త కన్నీరు. కార్తవ రాయుని కథ, భలే రాముడు, శ్రీ వెంకటేశ్వర మహత్యం, మాయా మార్కెట్ (తమిళం కానీ తెలుగులో డబ్ అయింది), తాతమ్మ కల, పెళ్ళి కానుక, ఇద్దరు మిత్రులు (హిందీలో "సాజన్") ఇత్యాది అనేక చిత్రాలలో ఆమె నటించారు.



**సావిత్రి-ఎన్టీఆర్‌తో నటించిన చిత్రాలు**

మహానటి సావిత్రి, ఎన్టీ రామారావుతో కలిసి అనేక చిత్రాల్లో నటించారు. ఆయన ప్రక్కన తొలిసారిగా పల్లెటూరు చిత్రంలో నటించారు. రెండో చిత్రం మిస్సమ్మతో ఈ జంటకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తరువాత భారాభర్త లుగా, అన్నాచెల్లెళ్లు, వదినామరిది ఇత్యాది అనేక పాత్రల్లో నటించారు. సావిత్రి దర్శకత్వం వహించిన మాతృదేవత చిత్రంలో ఎన్టీఆర్ నటించారు. అదే విధంగా ఎన్టీఆర్ హీరోగా నటించిన చిత్రాల్లో సైతం సావిత్రి క్యారెక్టర్ పాత్రలు కూడా వేశారు. వీరు పలు చిత్రాలలో పోటీపడుతూ నటించారు. పల్లెటూరు, మిస్సమ్మ, కన్యాశుల్కం, భలే అమ్మాయిలు,





కుటుంబ గౌరవం, కార్తవరాయుని కథ, ఇంటిగుట్టు, అప్పుచేసి పప్పుకూడు, బండరాముడు, శ్రీవెంకటేశ్వర మహాత్మ్యం, విమల, దీపావళి, కలసి ఉంటే కలదు సుఖం, గుండమ్మకథ, ఆత్మబంధువు, నర్తనశాల, నాదీ ఆడజన్మే, పాండవ వనవాసం, దేవత, నిర్దోషి, కంచుకోట, తల్లిప్రేమ, విచిత్రకుటుంబం, మాతృదేవత, నిండుదంపతులు, ఎర్రకోట వీరుడు ఇత్యాది చిత్రాలలో వీరిద్దరూ జంటగా నటించారు. ఒక దశలో సావిత్రి ఎన్టీఆర్‌తో సమానంగా పారితోషికం తీసుకున్నారు.

**మహానటి సావిత్రి- అక్కినేని నాగేశ్వర రావుతో నటించిన చిత్రాలు**

సావిత్రి, ఎన్టీఆర్ జోడీ తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రజాదరణ పొందిన జోడీలలో ఒకటిగా ప్రశంసలందుకుంది.

శంషేరా, దేవదాసు, మిస్సమ్మ, అర్ధాంగి (1955), తోడికోడళ్ళు, మాయా బజార్ , చెంగు చెట్టు (సావిత్రి గెస్ట్ రోల్), అప్పు చేసి పప్పు కూడు, భలే రాముడు, మాంగల్యబలం, పెళ్ళి కానుక, గుండమ్మ కథ, రాక్షస రాజు (సావిత్రి గెస్ట్), మూగ మనసులు, చదరంగం, పూజా ఫలం, మనసే మందిరం (1966), పరమానందయ్య శిష్యుల కథ (సావిత్రి గెస్ట్), గృహలక్ష్మి ఇత్యాది కొన్ని చిత్రాల్లో సావిత్రి గెస్ట్ రోల్‌లో కనిపించినా, పూర్తిస్థాయి హీరో-హీరోయిన్‌గా నటించిన చిత్రాలు ప్రధానంగా దేవదాసు, మాయాబజార్, మూగ మనసులు, అర్ధాంగి వంటివి సూపర్ హిట్స్, క్లాసిక్స్‌గా నిలిచాయి.

మహానటి సావిత్రి గురించి చెప్పాలంటే మాటలు చాలవు. ఆమె అభినయ, అందం గురించి ఎంతా గొప్పగా వర్ణించినా తక్కువే అవుతుంది. ఆనాటి నుంచి నేటివరకు సగటు ప్రేక్షకుడి మదిలో నిలిచిపోయారు సావిత్రి. ఒక్కటేమిటి వెండితెరపై మహానటి అభినయం, ఆమె జ్ఞాపకాలన్నీ తీపి గురుతులే. తనకే సొంతం, తనకు మాత్రమే సాధ్యం అనే హావభావాలతో తెలుగు తెరపై ప్రకాశించి మన మధ్య లేకున్నా నేటికీ వెలుగులు జిమ్ముతోంది తెలుగు అందాల మహానటి కోట్లాది ప్రేక్షకుల గుండెల్లో గూడు కట్టుకోవడంతో పాటు నేటి తారలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

**– షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.**

SHAIK ABDUL HAKEEM JANI,
B.A.,
B.Ed.,
FREELANCE JOURNALIST.










నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025





**ఓటీటీలోకి ఈ వారం ఏకంగా 42 సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి. వాటిలో ఒకేదాంట్లో 23 సినిమాలు ఓటీటీ రిలీజ్ అవుతున్నాయి. అన్నింటిలో చూసేందుకు చాలా స్పెషల్‌గా 15 మూవీస్ ఉంటే తెలుగులో ఇంట్రెస్టింగ్‌గా కేవలం 7 మాత్రమే ఓటీటీ రిలీజ్ కానున్నాయి. మరి వాటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఏంటో లుక్కేద్దాం.**

ఓటీటీలోకి ఈ వారం ఏకంగా 42 సినిమాలు స్ట్రీమింగ్ కానున్నాయి. మరి ఆ సినిమాలు, వాటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఏంటో తెలుసుకుందాం. ఓటీటీలోకి ఏకంగా 42 సినిమాలు, ఒకేదాంట్లో 23- 15 చాలా స్పెషల్, తెలుగులో 7 మాత్రమే ఇంట్రెస్టింగ్- హారర్ థ్రిల్లర్సే ఎక్కువ!
ఓటీటీలోకి ఏకంగా 42 సినిమాలు, ఒకేదాంట్లో 23- 15 చాలా స్పెషల్, తెలుగులో 7 మాత్రమే ఇంట్రెస్టింగ్- హారర్ థ్రిల్లర్సే ఎక్కువ!

**అమెజాన్ ప్రైమ్ ఓటీటీ**
థామా (తెలుగు డబ్బింగ్ హిందీ కామెడీ హారర్ థ్రిల్లర్ సినిమా)- డిసెంబర్ 02 (రెంట్ విధానం)
బౌ, ఆర్టిస్ట్ ఎట్ వార్ (ఇంగ్లీష్ బయోగ్రాఫికల్ రొమాంటిక్ డ్రామా చిత్రం)- డిసెంబర్ 02
ట్రోన్ ఎరెస్ (ఇంగ్లీష్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్)- డిసెంబర్ 2
ఓ వాట్ ఫన్ (ఇంగ్లీష్ కామెడీ మూవీ)- డిసెంబర్ 03
షూర్లీ టుమారో/వెయిటింగ్ ఫర్ జియాంగ్ (కొరియన్ కామెడీ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్)- డిసెంబర్ 06

**నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ**
ట్రోల్ 2 (నార్వేజియన్ హారర్ కామెడీ మిస్టరీ ఫాంటసీ సినిమా)- డిసెంబర్ 01
ప్లేయింగ్ గ్రేసీ డార్లింగ్ (ఇంగ్లీష్ హారర్ మిస్టరీ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- డిసెంబర్ 01
కోకోమెలన్ లేన్ సీజన్ 6 (ఇంగ్లీష్ యానిమేషన్ ఫ్యామిలీ చిల్డ్రన్ సిరీస్)- డిసెంబర్ 01
ఆల్ ద ఎంప్టీ రూమ్స్ (ఇంగ్లీష్ సోషల్ కల్చరల్ డాక్యుమెంటరీ చిత్రం)- డిసెంబర్ 01
లవ్ ఈజ్ బ్లైండ్: ఇటలీ (ఇటాలియన్ రియాలిటీ డేటింగ్ కాంపిటీషన్ షో)- డిసెంబర్ 01
కిల్లింగ్ ఈవ్ (బ్రిటీష్ స్పై థ్రిల్లర్ వెబ్ సిరీస్)- డిసెంబర్ 02
మాట్ రిఫ్ అన్‌రాప్డ్: ఏ క్రిస్మస్ క్రౌడ్ వర్క్ స్పెషల్ (ఇంగ్లీష్ ఫెస్టివల్ స్టాండప్ కామెడీ షో)- డిసెంబర్ 02
మై సీక్రెట్ శాంటా (ఇంగ్లీష్ రొమాంటిక్ కామెడీ మూవీ)- డిసెంబర్ 03
విత్ లవ్ మేగన్: హాలీడే సెలబ్రేషన్ (ఇంగ్లీష్ రియాలిటీ హాలీడే సిరీస్)- డిసెంబర్ 3
స్ట్రాండెడ్ విత్ మై మదర్ ఇన్ లా సీజన్ 3 (బ్రెజిలియన్ సోషల్ ఎక్స్‌పరిమెంట్ రియాలిటీ షో)- డిసెంబర్ 03
లలి: టైమ్ టు స్టెప్ అప్ (అర్జెంటీనియన్ పాప్ స్టార్ లలి డాక్యుమెంటరీ చిత్రం)- డిసెంబర్ 04
ది బిలీవర్స్ సీజన్ 2 (థాయి క్రైమ్ డ్రామా థ్రిల్లర్ వెబ్ సిరీస్)- డిసెంబర్ 04
ఐ విష్ యూ హ్యాడ్ టోల్డ్ మీ (ఇంగ్లీష్ నోవెల్ రొమాంటిక్ చిత్రం)- డిసెంబర్ 04
ది గర్ల్‌ఫ్రెండ్ (తెలుగు రొమాంటిక్ థ్రిల్లర్ డ్రామా మూవీ)- డిసెంబర్ 05
జే కెల్లీ (ఇంగ్లీష్ కామెడీ డ్రామా సినిమా)- డిసెంబర్ 05
స్టీఫెన్ (తెలుగు డబ్బింగ్ తమిళ సైకలాజికల్ థ్రిల్లర్ మిస్టరీ మూవీ)- డిసెంబర్ 05
ది న్యూయార్కర్ ఎట్ 100 (అమెరికన్ కార్టూన్ డాక్యుమెంటరీ చిత్రం)- డిసెంబర్ 05



లవ్ అండ్ వైన్ (సౌత్ ఆఫ్రికన్ రొమాంటిక్ కామెడీ ఫిల్మ్)- డిసెంబర్ 05
ది ప్రైస్ ఆఫ్ కన్ఫెషన్ (కొరియన్ క్రైమ్ థ్రిల్లర్ మిస్టరీ వెబ్ సిరీస్)- డిసెంబర్ 05
ది నైట్ మై డాడ్ సేవ్డ్ క్రిస్మస్ 2 (ఇంగ్లీష్ ఫ్యామిలీ కామెడీ డ్రామా సినిమా)- డిసెంబర్ 05
ఒనింగ్ మ్యాన్‌హటన్: సీజన్ 2 (ఇంగ్లీష్ రియాలిటీ లైఫ్‌స్టైల్ గేమ్ షో)- డిసెంబర్ 05
ప్రో బోనో (కొరియన్ లీగల్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- డిసెంబర్ 06
పొరోరో సూపర్ సూపర్ షో (కొరియన్ కిడ్స్ కార్టూన్ సిరీస్)- డిసెంబర్ 07

**జియో హాట్‌స్టార్ ఓటీటీ**
ది బ్యాడ్ గాయ్స్ 2 (ఇంగ్లీష్ యానిమేషన్ కామెడీ హీస్ట్ సినిమా)- డిసెంబర్ 01
గ్రిఫిన్ ఇన్ సమ్మర్ (ఇండీ కామెడీ డ్రామా చిత్రం)- డిసెంబర్ 02
ఆర్కిటెక్టన్ (ఇంగ్లీష్ ఎక్స్‌పరిమెంటల్ డాక్యుమెంటరీ ఫిల్మ్)- డిసెంబర్ 04
డైస్ ఈరే (తెలుగు డబ్బింగ్ మలయాళ హారర్ మిస్టరీ థ్రిల్లర్ మూవీ)- డిసెంబర్ 05
బిగ్ బాస్ 19 గ్రాండ్ ఫినాలే హిందీ (హిందీ రియాలిటీ గేమ్ షో)- డిసెంబర్ 07

**జీ5 ఓటీటీ**
ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో (తెలుగు కామెడీ సినిమా)- డిసెంబర్ 05
ఘర్‌వాలీ పెడ్వాలీ (హిందీ హారర్ కామెడీ ఫ్యామిలీ డ్రామా వెబ్ సిరీస్)- డిసెంబర్ 05
బే దునే తీన్ (మరాఠీ ఫ్యామిలీ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- డిసెంబర్ 05

**ఆపిల్ టీవీ ప్లస్ ఓటీటీ**
ద హంట్ (ఇంగ్లీష్ హారర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- డిసెంబర్ 03
ది ఫస్ట్ స్నో ఆఫ్ ఫ్రాగల్ రాక్ (ఇంగ్లీష్ యానిమేషన్ కామెడీ ఫాంటసీ మూవీ)- డిసెంబర్ 05
ది లైఫ్ ఆఫ్ చక్ (ఇంగ్లీష్ సైన్స్ ఫిక్షన్ డ్రామా ఫాంటసీ సినిమా)- బుక్ మై షో ఓటీటీ- డిసెంబర్ 04
ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్ (తెలుగు డబ్బింగ్ కామెడీ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- ఆహా ఓటీటీ- డిసెంబర్ 05
కుట్రమ్ పురిందవన్ (తెలుగు డబ్బింగ్ తమిళ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్)- సోనీ లివ్ ఓటీటీ- డిసెంబర్ 05
అరసయ్యన ప్రేమ పసంగ (కన్నడ కామెడీ డ్రామా సినిమా)- సన్ నెక్స్ట్ ఓటీటీ- డిసెంబర్ 05

**ఓటీటీలోకి 42**
ఇలా ఈ వారం (డిసెంబర్ 01 నుంచి 07 వరకు) ఏకంగా 42 సినిమాలు ఓటీటీ స్ట్రీమింగ్ కానున్నాయి. వీటిలో ఒక్క నెట్‌ఫ్లిక్స్‌లోనే 23 ఓటీటీ రిలీజ్ అవనున్నాయి. వీటన్నింటిలో రష్మిక మందన్నా థామా, ది గర్ల్‌ఫ్రెండ్, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో, ది హంట్, ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్, కుట్రమ్ పురిందవన్ స్పెషల్‌గా ఉన్నాయి.

**15 చాలా స్పెషల్**
వీటితోపాటు ట్రోల్ 2, ప్లేయింగ్ గ్రేసీ డార్లింగ్, స్టీఫెన్, ది ప్రైస్ ఆఫ్ కన్ఫెషన్, ప్రణవ్ మోహన్‌లాల్ డైస్ ఈరే, ఘర్‌వాలీ పెడ్వాలీ, ది లైఫ్ ఆఫ్ చక్, అరసయ్యన ప్రేమ పసంగ, ది బిలీవర్స్ సీజన్ 2తో కలిపి చూసేందుకు చాలా స్పెషల్‌గా 15 సినిమాలు ఉన్నాయి.

**ఇంట్రెస్టింగ్‌గా 7**
వీటిలో తెలుగులో ఇంట్రెస్టింగ్‌గా కేవలం 7 సినిమాలు మాత్రమే ఓటీటీ రిలీజ్ అవనున్నాయి. ఇక వీటన్నింటిలో ఎక్కువగా హారర్ థ్రిల్లర్స్ ఉండటం, రెండు రష్మిక సినిమాలు ఉండటం విశేషం.

**గర్ల్‌ఫ్రెండ్ వచ్చేస్తోంది**
షరతులు లేని ప్రేమ గురించి కళ్లకు కట్టినట్లు చూపించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. రష్మిక, దీక్షిత్ శెట్టి జంటగా నటించారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించారు. అను ఇమ్మాన్యుయేల్ కీలక పాత్ర పోషించింది. ఇటీవలే థియేటర్లలోకి వచ్చి యువతను విశేషంగా ఆకట్టుకుంది చిత్రం. ఇందులో భూమా పాత్రలో తనదైన నటనతో అలరించింది రష్మిక. బంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలో అద్భుతమైన సన్నివేశాలతో తెలియజేసింది. ఇప్పుడీ సినిమా శుక్రవారం నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా మీ ఇళ్లలో సందడి చేయడానికి సిద్ధమైంది.

**సీరియల్ కిల్లర్ లొంగిపోతాడా?**
అరెస్టులు.. తొమ్మిది మంది మహిళల హత్యలు.. ఓ సీరియల్ కిల్లర్.. ఈ అంశాలతో రూపొందిన చిత్రం 'స్టీఫెన్'. మిథున్ బాలాజీ దర్శకత్వం వహించారు. 'గార్గి' ఫేమ్ గోమతి శంకర్ హీరోగా నటించారు. సైకలాజికల్ నేపథ్యంలో తీర్చిదిద్దిన ఈ సినిమా ట్రైలర్ ఇటీవలే విడుదలై ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. శుక్రవారం నెట్‌ఫ్లిక్స్‌లో రాబోతుంది చిత్రం. ఇందులో సీరియల్ కిల్లర్ పాత్రలో కనిపించనున్నారు గోమతి. తొమ్మిది మందిని దారుణంగా చంపేసిన ఆయన.. ఆ హత్యలు ఎందుకు.. ఎవరితో కలిసి చేశాడనే ప్రశ్నల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. అసలు ఆ సీరియల్ కిల్లర్ హత్యలకు కారణమేంటి? ఆయన పోలీసులకు లొంగిపోయాడా? లేదా అనేది తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025





మృణాళిని రవి ప్రధానంగా తమిళం మరియు తెలుగు సినిమాల్లో పనిచేస్తుంది. ఈ చిన్నది 2019లో విడుదలైన తమిళ చిత్రం సూపర్ డీలక్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. అంతకుముందు సోషల్ మీడియాలో డబ్‌స్మాష్ మరియు టిక్‌టాక్ వీడియోలతో పాపులర్ అయింది. తెలుగులో ఈ బ్యూటీ వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ చేసింది. మృణాళిని రవి ప్రధానంగా తమిళం మరియు తెలుగు సినిమాల్లో పనిచేస్తుంది. ఈ చిన్నది 2019లో విడుదలైన తమిళ చిత్రం సూపర్ డీలక్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. అంతకుముందు సోషల్ మీడియాలో డబ్‌స్మాష్ మరియు టిక్‌టాక్ వీడియోలతో పాపులర్ అయింది. ఈ అమ్మడి సోషల్ మీడియాలో వీడియోలు చూసి దర్శకుడు త్యాగరాజన్ కుమార్ రాజా మృణాళినికి సూపర్ డీలక్స్‌లో అవకాశం ఇచ్చాడు. తెలుగులో ఈ బ్యూటీ వరుణ్ తేజ్ నటించిన గద్దలకొండ గణేష్ (2019) చిత్రంలో బుజ్జమ్మ పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ పాత్రకు ఆమె SIIMAఅవార్డు ఉత్తమ సహాయ నటి (తెలుగు) నామినేషన్ అం దుకుంది. చాంపియన్ (2019, తమిళం), విశా ల్‌తో కలిసి ఎనిమీ, జాంగో (2021), చియాన్ విక్రమ్ తో కలిసి కోబ్రా (2022), సుధీర్ బాబు తో మామా మశ్చీంద్ర సినిమాల్లో నటించి ప్రేక్షకు లను ఆకట్టుకుంది. ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. తన నటనతో ప్రేక్షకులను అలరిస్తుంది మృణాళిని. మృణాళిని పాండిచ్చే రిలో జన్మించింది, బెంగళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందింది. నటనపై ఆసక్తితో IBMలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలేసి సినిమాల్లోకి వచ్చింది. సోషల్ మీడియాలో యాక్టి వ్‌గా ఉంటూ తన ఫొటోలు, వీడియోలతో అభిమా నులను అలరిస్తుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుం టుంది. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. వరుణ్ తేజ్ నటించిన గద్దల కొండ గణేష్ సినిమాతో తెలుగులో ఒకే ఒక్క సినిమాతో హీరోయిన్ మృణాళిని రవి పాపులర్ అయ్యింది. ఈ అమ్మడు.. 2019లో విడుదలైన తమిళ చిత్రం సూపర్ డీలక్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025





# బర్త్‌డే స్పెషల్



"మా మాతృమూర్తి, మహానటీ అయిన శ్రీమతి సావిత్రి గారి 90వ జయంతి వేడుకలను హైదరాబాద్ రవీంద్రభారతిలో డిసెంబర్ 1 నుంచి 6 వరకు 'సావిత్రి మహోత్సవ్' పేరిట నిర్వహిస్తున్నాము. ప్రముఖ కళా సంస్థ " సంగమం" ఫౌండేషన్ తో కలిసి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో డిసెంబర్ 1 నుంచి 5 వరకు సావిత్రి గారి సినిమాల ప్రదర్శన, పాటల పోటీలు ఉంటాయి. డిసెంబర్ 6న జరిగే సావిత్రి 90 వ జయంతి సభలో 'మహానటి' చిత్ర దర్శక నిర్మాతలైన నాగ్ అశ్విన్, ప్రియాంకాదత్, స్వప్నాదత్ లనూ, 'సావిత్రి క్లాసిక్స్' పుస్తక రచయిత సంజయ్ కిషోర్, ప్రచురణకర్త బొల్లినేని కృష్ణయ్య లనూ ప్రత్యేకంగా సత్కరిస్తున్నాము. మండలి బుద్ధప్రసాద్ గారి అధ్యక్షతన జరిగే ఈ సభకి భారత పూర్వ ఉపరాష్ట్రపతి వర్యులు శ్రీ వెంకయ్య నాయుడు గారు ముఖ్య అతిథిగా, చలన చిత్ర ప్రముఖులు ఆత్మీయ అతిథులుగా విచ్చేయనున్నారు"

– విజయచాముండేశ్వరి

సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025




ప్రముఖ నటుడు చుంకీ పాండే కూతురు అనన్యా పాండే . ఆమె కెరీర్, సంపద, ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి తెలుసుకుందాం. కేవలం ఆరేళ్లలో సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది ఈ యంగ్ సెన్సేషన్. ప్రముఖ నటుడి కూతురిగా ఎంట్రీ ఇచ్చినా.. తన టాలెంట్‌తో యూత్ ఐకాన్‌గా ఎదిగింది. మంచి సినిమాలను సెలెక్ట్ చేసుకుంటూ, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫ్యాన్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. హంబుల్ లుక్స్, స్టైలిష్ ఫ్యాషన్ సెన్స్‌తో పాటు తన మనసులోని మాటను ధైర్యంగా చెప్పే విధానం ఆమెను మరింత పాపులర్ చేసింది. ఈరోజు (అక్టోబర్ 30) 27వ ఏట అడుగుపెట్టిన ఆ హీరోయిన్ మరెవరో కాదు.. ప్రముఖ నటుడు చుంకీ పాండే కూతురు అనన్యా పాండే. ఆమె కెరీర్, సంపద, ఫ్యూచర్ ప్రాజెక్టుల గురించి తెలుసుకుందాం.

**కెరీర్ ఎంట్రీ**

అనన్యా పాండే 1998 అక్టోబర్ 30న బాలీవుడ్ యాక్టర్ చుంకీ పాండే, భావన పాండే దంపతులకు జన్మించింది. నాన్న ప్రోత్సాహంతో సినిమాల్లోకి వచ్చింది. కరణ్ జోహార్ ప్రొడ్యూస్ చేసిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' (2019)తో బాలీవుడ్‌కు ఎంట్రీ  ఇచ్చింది. ఆ తర్వాత 'పతి పత్నీ ఔర్ వో'లో గ్లామరస్ రోల్‌లో అదరగొట్టింది. నెట్‌ఫ్లిక్స్‌లో వచ్చిన సై-ఫై థ్రిల్లర్ CTRL (2024)లో ఛాలెంజింగ్ రోల్ చేసి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2023లో వచ్చిన 'డ్రీమ్ గర్ల్ 2' సినిమా కమర్షియల్‌గా సక్సెస్ అవ్వడంతో ఆమె స్టార్‌డమ్ మరింత పెరిగింది. భారీ ఆస్తులు ఇండస్ట్రీకి వచ్చిన ఆరేళ్లలోనే అనన్య భారీగా సంపాదించింది. తాజా రిపోర్ట్స్ ప్రకారం.. ఆమె ఆస్తుల నికర విలువ Ananya Panday Net worth దాదాపుగా రూ.74 కోట్లని అంచనా. ఈ యంగ్ హీరోయిన్ ఒక్కో సినిమాకు రూ.3 కోట్లు వరకు ఛార్జ్ చేస్తోంది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్, సోషల్ మీడియా పోస్టుల కోసం ఒక్కొక్కదానికి రూ.60 లక్షల వరకు తీసుకుంటోంది. ఆమె దగ్గర రేంజ్ రోవర్ %నూజు%, మెర్సిడెస్ బెంజ్ ఈ-క్లాస్ సెడాన్ లాంటి లగ్జరీ కార్లు ఉన్నాయి. ఇటీవలే ముంబైలోని బాంద్రా వెస్ట్ ఏరియాలో ఒక కొత్త అపార్ట్‌మెంట్‌లో పెట్టుబడి పెట్టింది.



ఆషికా రంగనాథ్ కుటుంబంలో జరిగిన విషాదానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఆయన వల్లే జబర్దస్త్ నుంచి బయటకు వచ్చా.. సత్య శ్రీ షాకింగ్ కామెంట్స్..ఆషికా రంగనాథ్ కుటుంబ సభ్యులు వెల్లడించిన ప్రకారం.. అచలా తీసుకొన్న నిర్ణయం ఒక్కరోజులో కాదు. కొన్ని నెలలుగా తీవ్రమైన క్షోభను ఆమె అనుభవిస్తున్నారు. ఆ బాధను తట్టుకోలేక ఆమె బలవన్మరణానికి పాల్పడ్డారు. వేధింపులు, దూషణ, మోసం లాంటి విషయాల వల్ల మనస్తాపం చెందిన ఆమె మరణానికి పాల్పడ్డారు అని కుటుంబ సభ్యులు వెల్లడించారు.  తేరే ఇష్క్ మే మూవీ రివ్యూ అండ్ బిగ్‌బాస్ నామినేషన్లలో 6 గురు.. 13వ వారం డేంజర్ జోన్‌లో ఎవరె-వరంటే? అచలా తండ్రి దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం.. తమ దూరం బంధువు మయాంక్ గౌడతో తన కూతురు రిలేషన్‌షిప్‌లో ఉంది. ఆయన డ్రగ్ ఎడిక్ట్. తొలుత ప్రేమించమని బలవంతం చేశాడు. ఆ తర్వాత పెళ్లికి ముందు శారీరక సంబంధం పెట్టుకోమని తీవ్రమైన ఒత్తిడి చేశారు. అందుకు నా కూతురు ఒప్పుకోకపోవడంతో మానసికంగా, శారీరకంగా, ఎమోషనల్‌గా వేధించాడు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనేక రకాలుగా వేధించాడు. రకరకాలుగా బెదిరింపులకు పాల్పడ్డాడు. మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొన్నాడు. దానిని అచల వ్యతిరేకించింది. తన చాటింగ్‌లో నన్ను దారుణంగా చీటింగ్ చేశాడు. నా ఆశలను లక్షల ముక్కలు చేశావు అంటూ మెసేజ్ పంపింది అంటూ మీడియాకు ఆమె పంపిన ఛాటింగ్ మెసేజ్ చూపించారు. ఆషికా రంగనాథ్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. బలవన్మరణానికి ప్రేరేపించారనే ఆరోపణలపై మయాంక్ గౌడ, అతడి తల్లిపై కేసు నమోదు చేశారు. తొలుత ఈ కేసును హసన్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసి.. ఆతర్వాత పుట్టెనహల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. కేసును అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే అచల కుటుంబ సభ్యులు మయాంక్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఆషికా రంగనాథ్ విషయానికి వస్తే.. కన్నడ, తెలుగు సినిమా రంగాల్లో నటిస్తున్నారు. గతంలో నాగార్జున అక్కినేని నటించిన నా సామిరంగ చిత్రంలో నటించింది. ప్రస్తుతం తెలుగులో చిరంజీవి నటించే విశ్వంభర చిత్రంలో కూడా కీలక పాత్రను పోషిస్తున్నారు. ఆమె నటించిన సర్దార్ 2 చిత్రం విడుదల కావాల్సి ఉంది.

టాలీవుడ్ హీరో ఆషికా రంగనాథ్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆమె మేనమామ కూతురు అచల్ ఆత్మహత్య చేసుకుంది. ప్రస్తుతం ఆమె వయసు 22 సంవత్సరాలు. నవంబర్ 22న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన జరిగి 10 రోజులు గడిచినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆమె కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక అసలువిషయం ఏంటంటే..!

అచల్ తన దూరపు బంధువు మాయంక్‌ను ప్రేమించింది. కానీ అతడు ఆమెపై శారీరక, మానసిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో అచల్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆషికా రంగనాథ్ మామ కూతురు అచల్ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగంలో చేరబోతుండగా, ఆమె తన దూరపు బంధువు మయాంక్ తో స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం ప్రేమగా మారింది. మాయంక్ అచల్ పెళ్లి చేసుకుంటానని ఆమె ఇంట్లో ఒప్పించాడు. కానీ అప్పటివరకు తనతో లైంగిక సంబంధం పెట్టుకోవాలని ఆమెపై ఒత్తిడి తీసుకువచ్చాడు. ఇందుకు ఆమె నిరాకరించడంతో, మయాంక్ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించాడని.. ఆమెకు పదే పదే ఫోన్ చేసి బెదిరించేవాడని అచల్ కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. మాదకద్రవ్యాల బానిస అయిన మయాంక్ చాలా మంది యువతులతో శారీరక సంబంధం కలిగి ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న అచల్ మానసికంగా కుంగిపోయింది. ఆపై అతడు తనను వేధించడంతో తీవ్ర మనస్తాపం చెందిన అచల్.. తన బంధువుల ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025




తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు ఆమె స్టార్ హీరోయిన్. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ మంచి క్రేజ్ సంపాదించుకుంది. కానీ కొన్నాళ్లుగా హిందీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటుంది. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అమ్మడు. స్టార్ హీరోల సరసన సినిమాలు చేసినా కూడా ఈ అమ్మడికి అంతగా అవకాశాలు అందుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది కానీ అక్కడ కూడా మెప్పించలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ సినిమాలకు గుడ్ బై చెప్పనుందని టాక్ వినిపిస్తుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?

ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తాప్సీ. ఒకప్పుడు తెలుగులో రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి స్టార్ డమ్ అందుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే హిందీ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు పెట్టింది పేరుగా గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. కేవలం గ్లామర్ తోనే కాదు నటనతోనూ మెప్పించింది ఈ బ్యూటీ.

తాప్సీ భారతీయ సినీ నటి 01 ఆగస్ట్ 1987 ఢిల్లీలో జన్మించింది. నటనకు పూర్వం ఈమె మోడలింగ్ చేసేది. ఈమె స్వస్థలం ఢిల్లీ. తండ్రి ఆర్థిక లావాదేవీల నిపుణుడిగా పనిచేస్తున్నాడు. ఈమెకు ఒక తమ్ముడు ఉన్నాడు. వీరి కుటుంబం ఢిల్లీ లో స్థిరపడింది.

తాప్సీ ఝుమ్మందినాదం చిత్రం ద్వారా తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమయ్యింది. ఆ తర్వాత తెలుగులో వస్తాడు నా రాజు, మిస్టర్ పర్ ఫెక్ట్, వీర, వచ్చాడు గెలిచాడు, మొగుడు, దరువు, గుండెల్లో గోదారి, షాడో, సాహసం వంటి సినిమాలలో నటించింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025




అగ్ర కథానాయిక సమంత గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన నటనతో, అందంతో ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి, భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా సినిమాల ద్వారా ఎంత క్రేజ్ అయితే అందుకుందో.. వ్యక్తిగతంగా అన్నే విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. మొదట్లో ప్రముఖ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణం నడిపిన ఈమె.. ఆ ప్రేమ కొంతకాలం కూడా నిలవలేకపోయింది. ఆ తర్వాత తన తొలి తెలుగు చిత్రం ఏ మాయ చేసావే సినిమాలో హీరోగా నటించిన అక్కినేని వారసుడు నాగచైతన్యతో ప్రేమలో పడింది. దాదాపు ఏడేళ్ల పాటు ప్రేమించుకున్న ఈ జంట పెద్దలను ఒప్పించి మరీ క్రిస్టియన్ , హిందూ సాంప్రదాయ పద్ధతుల్లో వివాహం చేసుకున్నారు.  వివాహం తర్వాత మజిలీ అంటూ పలు చిత్రాలలో నటించిన ఈ జంట కలిసి పలు కమర్షియల్ యాడ్స్ లో కూడా నటించారు. ఇక వైవాహిక జీవితంలో అన్యోన్యంగా ఉన్న ఈ జంట అనూహ్యంగా విడాకులు ప్రకటించింది. ముఖ్యంగా నాలుగు ఏళ్లకు విడాకులు ప్రకటించడంతో అభిమానులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద సెలబ్రిటీలు కూడా వీళ్లను కలిపే ప్రయత్నం చేసినా కుదరలేదు. తర్వాత మయోసైటీస్ వ్యాధి బారిన పడి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ఈమె.. ప్రముఖ బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడి, ఎట్టకేలకు డిసెంబర్ 1న కోయంబత్తూర్ లోని ఈషా యోగ సెంటర్ సమీపంలో ఉన్న లింగ భైరవి సన్నిధిలో భూత శుద్ధి పద్ధతిలో రెండవ వివాహం చేసుకుంది. ఈ వివాహాన్ని సమంత అధికారికంగా ప్రకటిస్తూ తన ఇంస్టాగ్రామ్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను కూడా పంచుకుంది. ఇకపోతే ఈరోజు ఆమె స్నేహితురాలు సమంత పెళ్లి వేడుకలకు సంబంధించి..ఎవరూ చూడని కొన్ని ఫోటోలను పంచుకున్నారు. ముఖ్యంగా అందులో సమంత ఎరుపు రంగు చీర కట్టుకొని చాలా క్యాజువల్ లుక్ లో అందంగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ చీర కట్టుకున్న ఈమె దీనికి కాంబినేషన్లో రెడ్ కలర్ బ్లౌజ్‌తో తన మేకవర్ను ఫుల్ ఫిల్ చేసింది. ముఖ్యంగా జుట్టును బన్ రూపంలో ముడిపెట్టి.. చుట్టూ పూలు పెట్టి చాలా సాంప్రదాయంగా కనిపించింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్ర
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 5 2025


తెలుగు సినిమా తొలితరం నేపథ్యగాయకులలో ఒకరు, దిగ్గజ సంగీత దర్శకుడు, తన విలక్షణమైన బాణీలతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న ఘంటసాల బయోపిక్ రూపొందించారు దర్శకుడు సి. హెచ్. రామారావు. ఘంటసాల జీవితాన్ని ఆధారంగా చేసుకుని, ఆయన లైఫ్ లోని విభిన్న ఘట్టాలను ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించి కేవలం ప్రివ్యూ షోలతోనే ప్రేక్షకుల చేత ఔరా అనిపించారు. ఈ జీవిత చరిత్రాత్మక చిత్రం ఆదిలోనే ఘనమైన స్పందనను పొందుతోంది.

ఈ సినిమాలో కృష్ణ చైతన్య ఘంటసాలగా, మృదుల ఘంటసాల సావిత్రమ్మగా, చిన్న ఘంటసాలగా తులసి మూవీ ఫేమ్ అతులిత నటించగా.. సుమన్ ముఖ్య పాత్రను పోషించారు.

ఘంటసాల గారి వీరాభిమానుల కోరిక మేరకు లండన్, సింగపూర్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రత్యేక ప్రివ్యూ షోలు నిర్వహించగా.. అక్కడి భారతీయులు ఈ చిత్రాన్ని చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "ఘంటసాల గారి గాత్రం, గౌరవం, మహిమను మరోసారి అనుభవించే అవకాశం ఇచ్చింది" అని వాళ్లంతా అక్కడి మీడియాకు వెల్లడించారు. లెజెండ్ ఘంటసాల బయోపిక్ ఇంత గ్రాండ్ గా, ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా చేసిన దర్శకుడు సి. హెచ్. రామారావు ప్రతిభను అంతా మెచ్చుకుంటున్నారు.

ఈ నేపథ్యంలో ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల కోసం, వరల్డ్ వైడ్ ఆడియన్స్ కోసం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధం చేశారు మేకర్స్. అదేవిధంగా విడుదలకు ముందు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఘంటసాల గారి అమరగానాన్ని, ఆయన అసామాన్య జీవితాన్ని మరోసారి గుర్తు చేసేలా రూపొందించిన ఈ సినిమా కోట్లాది మంది ప్రేక్షకుల చేత చప్పట్లు కొట్టిస్తుందని బలంగా నమ్ముతున్నారు మేకర్స్.





గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2D, 3D రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంల కీలక పాత్ర పోషించిన హర్షాలి మల్హోత్రా విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

ఈ చిత్రంలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. దాదాపు పదేళ్ళ తర్వాత మళ్లీ నేను థియేటర్స్‌కి వస్తున్నాను. ఈ చిత్రంలో జనని అనే క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను చాలా స్వీట్, కేరింగ్. తనకి అఖండ బ్లెస్సింగ్స్ ఉంటాయి. జనని లైఫ్ ఎప్పుడు డేంజర్ లో ఉన్న అఖండ తనకోసం వస్తారు.

బజరంగీ భాయిజాన్ తర్వాత ఈ మధ్యకాలంలో ఏవైనా క్యారెక్టర్స్ వచ్చాయా?

చాలా పాత్రలు వచ్చాయి. అయితే నేను ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూశాను. అలాంటి సమయంలో అఖండ2 అవకాశం వచ్చింది. లెజెండరీ నందమూరి బాలకృష్ణ గారితో నటించడం ఒక గొప్ప అవకాశం. నేను ఇలాంటి అవకాశం కోసమే ఎదురు చూశాను.

మీరు బాలకృష్ణ గారి సినిమాలు చూశారా?

నేను బాలకృష్ణ సినిమాలు చూశాను. భగవత్ కేసరి, వీరసింహారెడ్డి, డాకు మహారాజ్, అఖండ ఎలా ఎన్నో సినిమాలు చూశాను. అఖండ అద్భుతంగా అనిపించింది. బోయపాటి గారి డైరెక్షన్ అమేజింగ్.

బాలకృష్ణ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

బాలకృష్ణ వెరీ కూల్. ఒక లెజెండరీ యాక్టర్‌తో కలిసి నటిం చడం అంటే మొదట చాలా నెర్వస్ ఫీల్ అయ్యాను. అయితే ఆయన చాలా కేరింగ్ పర్సన్. నన్ను ఎంతో ప్రోత్సహిం చారు. ఒక ఫ్యామిలీ మెంబర్ లాగానే చూసుకున్నారు. బాలకృష్ణ గారు వెరీ ఎనర్జిటిక్, అన్ స్టాపబుల్

షూటింగ్లో మీరు ఎదుర్కొన్న చాలెంజెస్ ఏమిటి?

మైనస్ డిగ్రీస్ ఉన్న కొన్ని లొకేషన్స్ లో సూట్ చేసాము. అంత చలి ప్రదేశాలలో షూటింగ్ వెరీ చాలెంజింగ్. అలాగే ఈ సినిమాలో యాక్షన్ స్టంట్స్ కూడా చేశాను.

బజరంగీ భాయిజాన్ తర్వాత వచ్చిన గ్యాప్‌లో ఎలా సమయాన్ని గడిపారు?

-స్టడీస్ పై ఫోకస్ చేశాను. అలాగే కథక్ నేర్చుకున్నాను. ఒక మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నప్పుడు ఈ సినిమా రావడం అదృష్టంగా భావించాను.

తెలుగు ఇండస్ట్రీకి రావడం ఎలా అనిపించింది?

చాలా ఆనందంగా ఉంది. నా రెండో సినిమానే తెలుగు సినిమా కావడం, ఒక లెజెండరీ యాక్టర్‌తో నటించడం అద్భుతమైన అనుభూతి.

బోయపాటితో పనిచేయడం ఎలా అనిపించింది?

బోయపాటి ఎంతో కేర్ తీసుకున్నారు. షూటింగ్ చేస్తున్నప్పుడు నెర్వస్‌గా ఫీల్ అయితే నువ్వు తప్పకుండా చేయగలవని ఎంతో ప్రోత్సహించేవారు. సన్నివేశం పూర్తయిన తర్వాత అద్భుతంగా చేసావని అభినందించేవారు. ఆయన ప్రోత్సాహం నాలో మరింత ఎనర్జీని నింపింది.



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2D, 3D%రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సంయుక్త విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**తెలుగులో ఎక్కువ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న హీరోయిన్స్‌లో మీరే కనిపిస్తున్నారు.. ఎలా అనిపిస్తుంది?**

ఆనందంగానే ఉంది. విరూపాక్ష తర్వాత చాలా సినిమాలు వచ్చా.యి నేను మాత్రం సెలెక్టెడ్ గా చేస్తున్నాను. బింబిసారా, విరూపాక్ష, సార్ భీమ్లా నాయక్ ఒకేసారి సైన్ చేశాను. అయితే రిలీజ్ టైమ్స్ డిఫరెంట్‌గా అయ్యాయి. తర్వాత స్వయంభు, నారీ నారీ, ఆ తర్వాత అఖండ 2 సైన్ చేశాను. ఆ తర్వాత పూరి గారి సినిమా చేశాను. ప్రతి కథలో కంటెంట్ నచ్చి చేస్తున్నాను. ఇలాంటి కథ ప్రేక్షకులు ఇష్టపడతారు, వారికి నచ్చుతుంది అని ఉద్దేశంతోనే చేస్తాము. అది ఫైనల్‌గా ఆడియన్స్‌కి నచ్చితే వెరీ హ్యాపీ.

**అఖండ2 ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?**

డైరెక్టర్ గారు ఈ కథ గురించి చెప్పారు. ముందు డేట్స్ ఉన్నాయో లేదో మా టీం ని అడిగాను. లేవని చెప్పారు. ఎలాగైనా ఈ సినిమా చేయాలని చెప్పాను. అప్పుడు వాళ్ళు డేట్స్ అడ్జస్ట్ చేశారు. బోయపాటి గారు చాలా గ్రేట్ విజన్ తో ఈ సినిమా తీశారు. మన ఇమాజినేషన్ కి మించి ఉంటుంది.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

ఈ సినిమాలో నా క్యారెక్టర్ వెరీ ఇంపార్టెంట్ సీక్వెన్స్ లో చాలా కీలకంగా ఉంటుంది. నా క్యారెక్టర్ స్టయిలీష్ గా వుంటుంది. సినిమాలో సాంగ్ చేయాలని చెప్పారు. నాకు నిజంగా ఆ పాట విన్న తర్వాత చాలా నెర్వస్ గా అనిపించింది. అంత మాస్ సాంగ్ నేనెప్పుడూ చేయలేదు. తప్పకుండా సాంగ్ ని అద్భుతంగా చేయాలని నిర్ణయించుకున్నాను. రెండు రోజులు ప్రాక్టీస్ తర్వాత నా మోకాలు సహకరించలేదు. తర్వాత ఫిజియోథెరపీ తీసుకున్నాను ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చిన తర్వాత వాళ్లని ఎంటర్టైన్ చేయాలి. అదే నా ఫైనల్ గోల్. నా క్యారెక్టర్ ఎందులో చాలా స్టైలిష్ గా ఉంటుంది.

**బాలయ్యతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

బాలయ్య చాలా ఫ్రెండ్లీ పర్సన్. ఆయన్ని తొలిసారి ఒక యాడ్ షూట్ లో కలిసాను. అప్పుడే నేను ఎంతో పరిచయం ఉన్న మనిషి లాగా మాట్లాడారు. ఆయన డైరెక్టర్ యాక్టర్. డైరెక్టర్ ఏది చెప్తే అది చేస్తారు. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా నచ్చింది. ఆయనతో పని చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. బాలయ్యకి బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ అంటే చాలా పాషన్. ఆయన చాలా అంకితభావంతో అక్కడ పనిచేస్తున్నారు. తొలిసారి కలిసినప్పుడే క్యాన్సర్ కి అవగాహన కల్పించే ఒక కార్యక్రమానికి వెళ్ళమని చెప్పారు.

**వైజాగ్ ఈవెంట్‌లో జరిగిన ఒక వీడియో మీమ్ గా వైరల్ అయింది.. అది మీ దృష్టికి వచ్చిందా ?**

వచ్చింది. దానికి సంబంధించిన ప్రతి మీమ్ సేవ్ చేసుకున్నాను. ఆయనకు చూపించినప్పుడు చాలా సరదాగా నవ్వుకున్నాం. మీమ్స్ మనం క్రియేట్ చేయలేం. అవి ఆర్గానిక్‌గా క్రియేట్ అవ్వాలి.

**తమన్ మ్యూజిక్ ఎలా ఉండబోతుంది?**

ఇప్పటివరకు రిలీజ్ అయిన పాటలు అన్నిటికీ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇందులో పాటలు లార్డ్ శివకి ట్రిబ్యూట్ లాగా ఉండబోతున్నాయి. తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందులో సంస్కృతంలో వినిపించే పదాలు అద్భుతమైన సాహిత్యం ఒక ట్రాన్స్ లో తీసుకెళ్తాయి

**మీకు బాలయ్య ఇష్టమైన సినిమా ఏంటి?**

రీసెంట్‌గా వచ్చిన డాకు మహారాజ్ నాకు చాలా ఇష్టం. అది నా ఫేవరెట్ ఫిలిం. అది కేరళలో కూడా అద్భుతంగా ఆడింది. అలాగే అఖండ సినిమా కూడా చూశాను.



గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2'. 14 రీల్స్ ప్లస్ బ్యానర్ మీద ఎం తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మించిన ఈ మూవీని డిసెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నాడు విలక్షణ నటుడు ఆది పినిశెట్టి మీడియాతో ముచ్చటించారు. ఆయన ఈ చిత్రం గురించి చెప్పిన సంగతులివే..

**బోయపాటి శ్రీను గారితో రెండో సారి పని చేస్తున్నారు కదా? ఏం తేడా గమనించారు?**

బోయపాటి శ్రీను గారి దర్శకత్వంలో నేను 'సరైనోడు' చిత్రంలో వైరం ధనుష్ అనే పాత్రను పోషించాను. అందులోని పాత్రకి 'అఖండ 2'లో నేను పోషించిన కారెక్టర్‌కు చాలా తేడా ఉంటుంది. ఇలాంటి పాత్రను పోషించడం నాకు కూడా కొత్తే. ఆడియెన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా? అని నేను కూడా ఎదురుచూస్తున్నాను. మంత్రతంత్రాల చుట్టూ తిరిగే పాత్రలు నేను చేయలేదు.

**'అఖండ 2' కథను బోయపాటి గారు మీకు ఎప్పుడు చెప్పారు?**

మంత్రతంత్రాల చుట్టూ తిరిగే పాత్రలు నేను చేయలేదు. నేను కథ వినకుండా ఓకే చేసిన మొదటి చిత్రం 'అఖండ 2'. బోయపాటి గారి మీద నాకు చాలా నమ్మకం ఉంది. ఆయన సత్తా ఏంటో నాకు తెలుసు. బాలయ్య గారికి ఎదురుగా అంటే సరిపోతానా? అని అడిగాను. పర్‌ఫెక్ట్‌గా ఉంటారు అని ఆయన అన్నారు. సెట్‌కి వెళ్లిన తరువాతే నాకు ఆ వాతావరణం, కథ తెలిసింది.

**'అఖండ 2'లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

బోయపాటి గారు నా పాత్రను వివరించిన తరువాత చాలా కన్ఫ్యూజ్ అయ్యాను. వైరం ధనుష్ లాంటి పాత్రలు అయితే సొంతంగా ఊహించుకుని చేసుకోవచ్చు. కానీ ఇందులో పోషించిన పాత్ర మాత్రం నాకు ఓ ప్రయోగం లాంటిదే. ఇందులోని ప్రతీ పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఆడియెన్స్ ఎలా రెస్పాన్స్ ఇస్తారో చూడాలి.

**బోయపాటి గారు మీకు ఏమైనా రిఫరెన్స్‌లు ఇచ్చారా?**

బోయపాటి గారు నాకు ముందే కొన్ని రిఫరెన్స్‌లు ఇచ్చారు. ఇలానే ఉండాలి.. ఇలానే కనిపించాలి.. ఇలానే ప్రవర్తించాలి అని ఆయన ముందే చెప్పారు. చాలా లుక్ టెస్ట్‌ల తరువాత ఫైనల్‌గా ఇప్పుడు సినిమాలో మీరు చూస్తున్న లుక్ ఫైనల్ అయింది.

**బాలయ్య గారితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?**

బాలయ్య గారి గురించి బయట చాలా వింటుంటాం. కానీ సెట్‌లో ఆయన ఎనర్జీ వేరేలా ఉంటుంది. ఆయన ఉంటే సెట్‌లో పాజిటివ్ వైబ్స్ కనిపిస్తాయి. మా నాన్న గారితో వర్క్ ఎక్స్‌పీరియెన్స్‌ని కూడా నాతో పంచుకున్నారు. ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం చాలా కష్టం. ఆయనకు ప్రతి నాయకుడిగా నేను సరిపోతానా? అని అడిగాను. కానీ నన్ను బోయపాటి గారు నమ్మారు.

**రెండో సారి బోయపాటి గారితో పని చేశారు కదా?.. అప్పటికీ ఇప్పటికీ ఆయనలో ఏమైనా మార్పు వచ్చిందా?**

బోయపాటి గారితో 'సరైనోడు'కి పని చేశాను. అప్పటికీ ఇప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదు. ఎప్పుడూ సెట్‌కి ఆన్ టైం వస్తారు. ఎంతో క్రమశిక్షణ గల దర్శకుడు. ఆయనలోని వర్క్ ఎథిక్స్ మరేతర దర్శకుడిలోనూ చూడలేదు. ఎక్కడా ఒత్తిడికి లోనవ్వకుండా షూట్ చేస్తుంటారు.

**'అఖండ 2'లో ఎలాంటి అంశాలు ఎక్కువగా ఉంటాయి? ఏ మూమెంట్స్‌కి ఆడియెన్స్ ఎగ్జైట్ అవుతారు?**

'అఖండ' కంటే 'అఖండ తాండవం'లో హై మూమెంట్స్ ఎక్కువగా ఉంటాయి. బాలయ్య యాక్షన్, బోయపాటి మేకింగ్, తమన్ మ్యూజిక్, ఎలివేషన్స్‌ని చూస్తే పదివేల వాట్స్ కరెంట్ షాక్ కొట్టినట్టుగా ఉంటుంది. వావ్ అనిపించేలా, ఆశ్చర్యపోయేలా ఎన్నో అంశాల్ని చూపించబోతోన్నారు. అదే 'అఖండ 2' ప్లస్ పాయింట్.

**'అఖండ 2' చిత్రీకరణ సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?**

'అఖండ తాండవం'లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. మరీ ముఖ్యంగా రెండు మేజర్ సీక్వెన్స్‌లు ఉంటాయి. ఓ సీక్వెన్స్‌ను ఎండాకాలంలో 15 రోజుల పాటు నిర్విరామంగా షూటింగ్ చేశాం. మధ్యాహ్నం వరకు చాలా మంది ఎండదెబ్బకు పడిపోయారు.

సూర్య చిత్ర
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం డిసెంబర్ 5 2025 16

రకుల్ ప్రీత్ సింగ్ రీసెంట్ రిలీజ్ 'దే దే ప్యార్ దే 2'. ఆ సినిమాలో ఆయేషా క్యారెక్టర్ చేసింది. సినిమా సెట్స్ నుంచి దిగిన ఫోటోలను ఆవిడ షేర్ చేసింది. స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్‌కు కొంచెం ప్రేమను ఇవ్వండమ్మా అంటే ఏమిటో అనుకుంటున్నారా? ఆవిడ రీసెంట్ రిలీజ్ 'దే దే ప్యార్ దే 2'. అందులో ఆయేషా రోల్ చేసింది. ఆ పాత్రపై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు థాంక్స్ చెప్పింది రకుల్. రకుల్ తన కెరీర్‌లో ఇదొక మెమరబుల్ సినిమా అని చెప్పింది. ఆయేషాగా 'దే దే ప్యార్ దే 2' సెట్స్‌లో దిగిన ఫోటోలు షేర్ చేసింది. ఆయేషాగా రకుల్ లుక్ ఎలా ఉంది?



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025




చాలా మంది నటీమణులు ఒకే సినిమాలో అవకాశం కోసం ఇబ్బంది పడుతుంటే, ఒక హీరోయిన్ మాత్రం ఒకే సంవత్సరంలో ఏడు సినిమాల్లో నటించి రికార్డు సృష్టించింది. మొదట్లో అవకాశాలు తక్కువగా ఉన్న ఆమె ఇప్పుడు హిట్లతో దూసుకుపోతుంది. ఆమె ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు అనుపమ పరమేశ్వరన్. “ప్రేమమ్” సినిమాతో మలయాళీ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగు, తమిళం, మలయాళ సినిమాల్లో తనదైన ముద్ర వేశారు. కేరళలోని త్రిసూర్ కు చెందిన అనుపమ, 19 సంవత్సరాల వయసులో 2015లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. “ప్రేమమ్” చిత్రంలో మేరీ పాత్ర చిన్నదే అయినప్పటికీ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ చిత్రం ఆమెకు కొత్త అవకాశాలను అందించింది. ఆమె ధనుష్ సరసన “కోడి” చిత్రంలో నటించింది. అలాగే తెలుగులో అఆ చిత్రంతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో వరుస సినిమాల్లో నటించి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ ఏడాది మాత్రమే అనుపమ ఏడు చిత్రాల్లో నటించింది. వీటిలో తమిళ చిత్రాలు “డ్రాగన్” , “బైసన్” మంచి హిట్టయ్యాయి. మలయాళంలో “ది పెట్ డిటెక్టివ్” ,”జానకి” చిత్రాల్లో నటించింది. తెలుగులో “కిష్కింధపురి”,”పరదా” వంటి ఆరు చిత్రాలు విడుదలయ్యాయి. ఈ సంవత్సరం నటించిన ఏడవ చిత్రం “లాక్‌డౌన్” డిసెంబర్ 5న విడుదల కానుంది. ఈ ఏడాది చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది అనుపమ.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది భాగ్యశ్రీ బోర్సే. తన గ్లామర్, డాన్సులతో యూత్‌ను విపరీతంగా, ప్రేక్షకుల్లో మంచి ఫాలోయింగ్ తెచ్చుకుంది. తొలి సినిమాతోనే కమర్షియల్ హీరోయిన్ ట్యాగ్ ఇచ్చింది. దాంతో వరుస చిత్రాలు అవకాశాలు వచ్చాయి. తదుపరి విజయ్ దేవరకొండతో 'కింగ్డమ్' సినిమా చేసింది. అయితే అందులో పాత్ర అంతగా రిజిస్టర్ కాలేదు. ఈ సినిమా భాగ్యశ్రీ ఖాతాలో డిజాస్టర్‌గా మిగిలింది. దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన 'కాంత' ఇటీవల ప్రేక్షకుల ముందుకొ చ్చింది. ఇది తెలుగులోనూ విడుదలైంది. అందులో భాగ్యశ్రీ చేసిన పాత్ర అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించింది. నటన పరంగానూ మంచి పేరు తీసుకొచ్చింది. క్లాసిక్ లుక్, పాత్రలో లీనమై చెప్పిన డైలాగులు.. ఇవన్నీ ఆమెకు నటిగా ఒక స్థానాన్ని కల్పించాయి. అయితే ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద అంతగా ప్రభావం చూపలేదు. సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 'ఆంధ్రా కింగ్ తాలూకా' రిజల్ట్ ఆమెకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ చిత్రంలో మహాలక్ష్మి పాత్రలో భాగ్యశ్రీగా హుందాగా కనిపించింది. స్క్రీన్ ప్రెజెన్స్, రామ్‌తో కెమిస్ట్రీ రెండూ బాగా వర్క్ అవుట్ అయ్యాయి. ఇప్పటివరకు ఆమె చేసిన చిత్రాలన్నిటికంటే మంచి టాక్, చక్కన్ని వసూళ్లు రాబట్టింది ఈ చిత్రమే! ఈ సినిమా హిట్ అయినందుకు, హిట్ సినిమాలో భాగమైనందుకు ఆనందిస్తోంది భాగ్యశ్రీ.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం డిసెంబర్ 5 2025












నేటి దినపత్రిక

# సూర్య చిత్ర

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం





నభా నటేష్